"ఒకవేళ నేను ఖర్చును భరించలేని స్థితిలో ఉంటే ఏమవుతుంది?"

మీ బీమా సహ చెల్లింపులు, సహ-బీమా లేదా చెల్లింపు కోతలను చెల్లించలేని మీ అశక్తత కారణంగా మీ కుటుంబము ముందస్తు చర్యల సేవలు పొందడాన్ని తిరస్కరించబడకపోవచ్చు. మీకు ఇవ్వబడిన ఈ ఫారమును పూర్తి చేయడం ద్వారా చెల్లించడానికి మీ సామర్థ్యము లేదా అశక్తత నిర్ధారించబడుతుంది. ఈ వ్యయములను మీరు చెల్లించగలిగి ఉన్నారు అని గనక మేము నిర్ధారణకు వస్తే, వాటిని పూర్తిగా చెల్లించడానికి మీరు జవాబుదారీగా ఉంటారు. ఈ ప్రక్రియలో మీకు మీ ఫ్యామిలీ రిసోర్సెస్ కోఆర్డినేటరు మరియు సేవా ప్రదాత సహాయపడతారు.

కుటుంబ ఆదాయము లేదా ఖర్చులలో ఏవైనా మార్పులు ఉన్నప్పుడు, ఒక కుటుంబము ఏ సమయములోనైనా వారి బీమా సహ చెల్లింపులు, సహ-బీమా, చెల్లింపు కోతలు లేదా నెలసరి కుటుంబ రుసుముల చెల్లింపు సామర్థ్యమును పునఃనిర్ధారణ చేయవలసిందిగా కోరవచ్చు.

ఒక కుటుంబము గనక వారి బీమా సహ చెల్లింపులు, సహ-బీమా, చెల్లింపు కోతలు లేదా నెలసరి కుటుంబ రుసుముల చెల్లింపులు చేయుటలో 90 రోజులకు పైగా వెనుకబడిన పక్షములో, EI ప్రోగ్రాముతో ఒక చెల్లింపు ప్రణాళికను రూపొందించుకునేంత వరకూ EI ప్రోగ్రాము వారి IFSP సేవలను నిలిపివేయవచ్చు.

"నా బీమా ముందస్తు చర్యల సేవల ఖర్చును భరిస్తుందని నేను అనుకున్నాను."

కొన్ని ఆరోగ్య బీమా ప్రణాళికలు కొన్ని EI సేవలను కవర్ చేయవచ్చు, ఇతర పథకాలు కవర్ చేయకపోవచ్చు. మీ చిన్నారి యొక్క IFSP సేవలకు గాను, మీ కుటుంబము యొక్క వ్యయ భాగస్వామ్యము (ఏదైనా ఉంటే) ను నిర్ధారించడానికి మీతో వ్యక్తిగతంగా EI ప్రోగ్రాము పని చేస్తుంది. అర్హత గల చిన్నారులు అందరూ సేవలను అందుబాటు చేసుకునేలా చూసుకోవడానికి గాను కుటుంబము యొక్క వ్యయ భాగస్వామ్యము (FCP) అనేది అవసరము.

**ప్రశ్నలు లేదా సందేహాలా?**

మీ ముందస్తు చర్యల ·(EI) ప్రోగ్రాము యొక్క ప్రోగ్రామ్ డైరెక్టరు, ఫ్యామిలీ కాస్ట్ పార్టిసిపేషన్ (FCP) లేదా ముందస్తు చర్యల సేవల గురించి మీకు గల ఏవైనా ప్రశ్నలకు జవాబులను ఇవ్వగలిగి ఉంటారు.



మీ ఫ్యామిలీ రిసోర్సెస్ కోఆర్డినేటరు:

ఫోన్:________________________________

ప్రోగ్రాము:______________________________

# వాషింగ్టన్ అర్లీ ఇంటర్వెన్షన్ సర్వీసెస్

## ఫ్యామిలీ కాస్ట్ పార్టిసిపేషన్ (FCP)

Department of Early Learning
Early Support for Infants and Toddlers (ESIT)
P.O. Box 40970
Olympia, WA 98504-0970
ఫోన్: 360.725.3500

Washington State Department of Early Learning

Early Support for Infants and Toddlers

DEL 11-019d (8/13)

# వాషింగ్టన్ ముందస్తు చర్యల (EI) సేవలు

*"ముందస్తు చర్యల (EI) ప్రోగ్రాముకు ఎంత ఖర్చు అవుతుంది?"*
మీ చిన్నారి యొక్క EI సేవలకు ఎంత ఖర్చు అవుతుంది అని తెలుసుకోవడానికి ఖచ్చితమైన సిద్ధతా మార్గము ఏదీ లేదు. ముందస్తు చర్యల ప్రోగ్రాములో పాల్గొన్న ఫలితంగా మీ చిన్నారికి మరియు కుటుంబానికి ఏమి జరగాలని మీరు కోరుకుంటున్నారో ఆ సమాచారము మేము మీతో మాట్లాడి, నిర్ధారణ చేసేంత వరకూ, మాకు తెలియబోదు. మీ కుటుంబము యొక్క ప్రాధాన్యతలు, వనరులు, ఆందోళనలు మరియు మీ చిన్నారి యొక్క అవసరాలపై మీ చిన్నారి మరియు మీ కుటుంబము అందుకోబోయే సేవలు ఆధారపడి ఉంటాయి. అవి మీరు మరియు మీతో పని చేసే టీముచే నిర్ధారించబడతాయి. ముందస్తు చర్యల సేవలు ఒక్కొక్క చిన్నారి మరియు ఒక్కొక్క కుటుంబానికి వ్యక్తిగతీకృతము చేయబడి ఉంటాయి.



***సేవల కొరకు ఏమైనా ఖర్చు అవుతుందా?***
అంగవైకల్యాలతో గల వ్యక్తుల విద్యా చట్టము (IDEA) యొక్క భాగము C అనేది, ముందస్తు చర్యల సేవలు (EI) ఎలా అందించబడాలి అని దిశానిర్దేశము చేసే సమాఖ్య చట్టము. కొన్ని EI సేవలకు IDEA కుటుంబ వ్యయ భాగస్వామ్యము (FCP) ను అనుమతిస్తుంది. ఒక కుటుంబము యొక్క పబ్లిక్ లేదా ప్రైవేటు బీమాను ఉపయోగించుకోవడం FCP లో చేరి ఉంటుంది. కొన్ని సందర్భాలలో, FCP లో కుటుంబ రుసుములు కూడా చేరి ఉండవచ్చు.

*"సేవలు అన్నీ ఉచితమని నేను అనుకున్నాను."*
IDEA యొక్క భాగము C, మీ కుటుంబమునకు కొన్ని EI కార్యక్రమాలు ఏ మాత్రమూ ఖర్చు లేకుండా అందించబడేలా చూసుకుంటుంది. ఆ కార్యక్రమాలలో ఇవి చేరి ఉంటాయి:

- చిన్నారిని కనుగొనుట (EI కి అర్హత ఉండగల చిన్నారిని కనుక్కోవడానికి ఔట్ రీచ్).
- మదింపు మరియు విశ్లేషణ (ఒక చిన్నారి EI కు అర్హత కలిగియుందా లేదా నిర్ధారించడానికి).
- సేవా సమన్వయము (కుటుంబాలకు వనరులను కనుక్కొనే కార్యక్రమాలు).
- వ్యక్తిగతీకృత కుటుంబ సేవా ప్రణాళిక (IFSP) అభివృద్ధి మరియు కుటుంబ ప్రణాళిక యొక్క సమీక్షలు.
- కుటుంబ హక్కులు (పద్ధతుల సంబంధిత రక్షణలు మరియు డ్యూ ప్రాసెస్ అని అంటారు).

*"ఒకవేళ ఖర్చు ఏమైనా ఉంటే నాకు ఎలా తెలుస్తుంది?"*
సేవలకు ఏమైనా వ్యయము ఉంటుందేమో నిర్ధారించడంలో మీకు సహాయపడడానికి మీరు ఒక ఫారమును నింపేలా మిమ్మల్ని అడుగుతారు. మీ పబ్లిక్ మరియు ప్రైవేటు బీమాను ఉపయోగించుకోవడానికి మీరు ఫారం మీద సమ్మతిని తెలియజేసి మరియు మీ బీమా సహ చెల్లింపులు, సహ-బీమా మరియు చెల్లింపు కోతలను చెల్లించడానికి అంగీకరిస్తే, మీరు ఎటువంటి ఆర్థికపరమైన సమాచారమునూ ఇవ్వవలసిన అవసరము లేదు. ఒకవేళ మీరు, మీ బీమా సహ చెల్లింపులు, సహ-బీమా మరియు చెల్లింపు కోతలను చెల్లించలేమని అనుకుంటే, సేవలకు ఏమైనా వ్యయము ఉంటుందేమో నిర్ధారించడానికి ఆర్థిక పరమైన సమాచారమును ఇవ్వాల్సి ఉంటుంది.

*"నా ఆదాయము లేదా ఆరోగ్య బీమా గురించిన సమాచారమును ఇవ్వకూడదని నేను నిర్ణయించుకుంటే ఏమవుతుంది?"*
తమ ఆదాయము గురించి సమాచారము ఇవ్వకుండా ఉండడానికి లేదా వారి పబ్లిక్ లేదా ప్రైవేటు ఆరోగ్య బీమాను బిల్లు చేయడానికి ప్రోగ్రామును అనుమతించే హక్కు కుటుంబాలకు ఉంటుంది. ఒకవేళ మీరు ఆదాయము సమాచారమును ఇవ్వకూడదని అనుకుంటే, మెడిక్ఎయిడ్ కు దరఖాస్తు చేయండి (అర్హత ఉంటే) లేదా ప్రోగ్రాము మీ బీమాకు బిల్లును చేయనివ్వండి. మీ కుటుంబ సైజు మరియు ఆదాయము ఆధారంగా ఫ్యామిలీ కాస్ట్ పార్టిసిపేషన్ అందించే సేవలను బట్టి ఆ సేవలకు నెలసరి రుసుము చెల్లించేలా మీరు విశ్లేషణ చేయబడతారు.

సంభావ్య కుటుంబ వ్యయముల గురించిన మరింత సమాచారము, చెల్లింపులు మరియు రుసుముల పాలసీ వ్యవస్థలో అందించబడి ఉంది, దానిని మీకు ఫ్యామిలీ రిసోర్స్ కోఆర్డినేటరు (ఎఫ్.ఆర్.సి) అందిస్తారు.

**కుటుంబ ఆదాయము మరియు వ్యయము యొక్క సమాచారము గోప్యంగా ఉంటుంది. మీ లిఖిత పూర్వక అనుమతి లేనిదే,** అది మరే ఇతర ప్రోగ్రాము (పబ్లిక్ లేదా ప్రయివేటు) కు అందుబాటులో ఉండదు.

*"నేను మరొక ముందస్తు చర్యల ప్రోగ్రాముకు వెళితే లేదా బదిలీ అయితే ఏమవుతుంది?"*
మీరు కొత్త EI ప్రోగ్రాముకు మీ కుటుంబము సైజు, ఆదాయము మరియు బీమాకు సంబంధించిన సమాచారమును ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది మరియు కొత్త ప్రోగ్రాములో సేవల కొరకు చెల్లింపుకు సహాయపడుటకై మీ పబ్లిక్ లేదా ప్రయివేటు బీమాను ఉపయోగించుటకు మీ సమ్మతిని ఇవ్వాల్సి ఉంటుంది.